మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ


NAMASTE TELANGANA

శనివారం SATURDAY 21.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16 + 4 Pages: 16 + 4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 107 ॥ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## తిరుమల లడ్డూపై దుమారం



100 రోజుల వైఫల్యం నుంచి దృష్టి మళ్లించేందుకే బాబు కట్టుకథ : జగన్

నాణ్యత లోపం నిజమే: టీటీడీ ఈవో

> 6

## చిరంజీవికి అక్కినేని జాతీయ పురస్కారం



> 10

# మల్లన్నసాగర్‌లో 21 టీఎంసీలు!



## కాళేశ్వరం కూలిందన్నరు.. మరి ఈ నీళ్లన్నీ ఎక్కడివి?

- కాంగ్రెస్ ప్రభుత్వానిది దుష్ప్రచారమని తేలిపోయింది.. వరదలను, బురద రాజకీయాలనూ తట్టుకున్న కాళేశ్వరం
- కాంగ్రెస్ నేతలు మూర్ఖపు మాటలు మానుకోవాలి.. కేసీఆర్ కట్టించిన కాళేశ్వరమే నేడు రాష్ట్రానికి రక్ష : హరీశ్
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీఆర్ఎస్ నేతలతో కలిసి మల్లన్నసాగర్ సందర్శన.. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

శుక్రవారం మల్లన్నసాగర్ వద్ద బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కాళేశ్వరజలాల రాకను పరిశీలిస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు

> 2

# చెరువుల మ్యాపులు తప్పుల తడక

- జియో కోఆర్డినేషన్, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల మార్పు
- హెచ్ఎండీఏ పరిధిలో మారిన చెరువుల స్వరూపం
- పౌరహక్కుల నేతల అధ్యయనంతో వెలుగులోకి



హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 20(నమస్తే తెలంగాణ): హెచ్ఎండీఏ పరిధిలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్టీఎల్ నిర్ధారణ గందరగోళంగా మారుతున్నది. నిర్ణీత గడువులోగా హైకోర్టుకు నగరంలో మిగిలిన చెరువులు, కుంటల భౌతిక స్వరూపం, శాస్త్రీయపరమైన జియో కోఆర్డినేషన్ పాయింట్లతో కూడిన జాబితాను నివేదించాల్సి ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వ హడావుడితో చెరువుల నిర్ధారణ విషయంలో తప్పులకు దారితీస్తున్నది. ప్రాథమిక, ఫైనల్ నోటిఫికేషన్లలో పొందుపరుస్తున్న చెరువుల వివరాలన్నీ మార్పిడి జరిగినట్టుగా పౌరహక్కుల నేతలు ఆరోపిస్తున్నారు. బఫర్, ఎఫ్టీఎల్, జియో కోఆర్డినేషన్ అంశాల్లో మార్పిడి చేసి కొత్త మ్యాపులను అప్‌లోడ్ చేయడంతో మరిన్ని సమస్యలు ముంచుకొచ్చే ప్రమాదం ఉన్నది. ముఖ్యంగా మ్యాపుల జియో కోఆర్డినేషన్ పాయింట్లు మారిపోవడంతో ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల స్థలాలు తగ్గే ప్రమాదం ఉన్నదని, దీంతో గతంలో ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు కూడా ఇప్పుడు సక్రమం అయ్యే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువుల నోటిఫికేషన్‌పై కసరత్తు జరుగుతున్న తరుణంలో రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండీఏ లేక్ ప్రొటెక్షన్ కమిటీలో ఉన్న విభాగాల తప్పిదాలు.. చెరువు భూములకు చేటుచేసేలా ఉన్నాయి. ముఖ్యంగా మ్యాపుల తయారీ సమయంలో జరుగుతున్న మార్పులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలో హెచ్ఎండీఏ పరిధిలో లేక్ మ్యాపుల్లో జరుగుతున్న తప్పిదాలను లేవనెత్తుతూ పౌర హక్కుల నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తప్పుల తడకగా చెరువు మ్యాపులను రూపొందించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మ్యాపుల నిర్వహణలో > 6వ పేజీలో

### ఏ పద్ధతిన ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తారు?

- అందుకు అనుసరించే విధానాలేమిటి?
- నిబంధనలేమైనా ఉంటే సమర్పించండి
- దుర్గంచెరువుపై సర్కారుకు హైకోర్టు ఆదేశం

> 6



# ఇండ్ల అమ్మకాలు ఢమాల్!



## హైదరాబాద్‌లో 42 శాతం సేల్స్ డౌన్

## ఈ జూలై-సెప్టెంబర్‌పై ప్రాప్‌ఈక్విటీ అంచనా

హైదరాబాద్/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: గతమెంతో ఘనం అన్నట్టుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం తయారైందా? అంటే అవుననే సమాధానమే వస్తున్నదిప్పుడు. ప్రముఖ రియల్ ఎస్టేట్ డాటా అనలిటిక్ సంస్థ ప్రాప్‌ఈక్విటీ శుక్రవారం విడుదల చేసిన అంచనాలను చూస్తే ఇదే అర్థమవుతున్నది మరి. దేశంలోని 9 ప్రధాన నగరాల్లో ప్రస్తుత జూలై-సెప్టెంబర్ త్రైమాసికం ఇండ్ల అమ్మకాలపై ప్రాప్‌ఈక్విటీ ఓ రిపోర్టును విడుదల చేసింది. దీని ప్రకారం 42 శాతం క్షీణతతో హైదరాబాద్ నగరం ముందుండటం గమనార్హం. ఆ తర్వాత బెంగళూరు (26 శాతం), కోల్‌కతా (23 శాతం), పుణె (19 శాతం), చెన్నై (18 శాతం), ముంబై (17 శాతం), థానె (10 శాతం) ఉన్నాయి. ఢిల్లీ ఎన్సీఆర్‌లో 22 శాతం, నవీ ముంబైలో 4 శాతం చొప్పున పెరిగే వీలున్నట్టు పేర్కొన్నది. కాగా, మొత్తం ఈ 9 నగరాల్లో ఈ జూలై-సెప్టెంబర్‌లో ఇండ్ల విక్రయాలు 1,04,393 యూనిట్లుగా ఉండొచ్చన్నది. నిరుడు ఇదే > 10వ పేజీలో

# అమృత్ స్కీం.. టెండర్ల స్కాం

## సీఎం బావమరిది, తమ్ముడి కంపెనీలకు అర్హత లేకున్నా 1,500 కోట్ల కాంట్రాక్టులు

- కేంద్ర ప్రభుత్వం తక్షణమే విచారణ జరపాలి
- లేదంటే కాంగ్రెస్‌తో భాగస్వామ్యం ఉన్నట్టే
- కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, టోచన్ సాహూకు మాజీ మంత్రి కేటీఆర్ లేఖ
- నిజాలు నిగ్గు తేల్చి టెండర్ల రద్దుకు డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడిందని, వాటి నిజాలను నిగ్గు తేల్చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, టోచన్ సాహూకు శుక్రవారం లేఖ రాశారు. అమృత్ టెండర్లలో జరిగిన అవకతవకలపై బీఆర్ఎస్ సహా రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ అనేకసార్లు డిమాండ్ చేసినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాధానం రాలేదని పేర్కొన్నారు. అమృత్ పథకంలో భాగంగా రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో దాదాపు రూ.1500 కోట్ల టెండర్లు సీఎం సొంత బావమరిది సృజన్‌రెడ్డి కంపెనీకి అర్హతల్లేకున్నా కట్టబెట్టారని, దీనిపై వెంటనే విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. టెండర్ల తాలూకు సమాచారం బయటకు పొక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకున్నదని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు కోరినా సమాచారం ఇవ్వడం లేదని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంలో ముఖ్యమంత్రి బావమరిది భాగస్వామిగా ఉన్నారని పేర్కొన్నారు. అమృత్ పథకంలో తొమ్మిది నెలలుగా జరిగిన ప్రతి టెండర్‌ను సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన టెండర్లను రద్దు చేయాలని, పథకంలో అవినీతిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అనుభవం, అర్హతల్లేకున్నా కేవ లం ముఖ్యమంత్రి బంధువు అనే సాకుతో రాష్ట్ర > 6వ పేజీలో



## గాంధీ ఘటనపై నిజనిర్ధారణకు రాజయ్య నేతృత్వంలో కమిటీ

- ముగ్గురు డాక్టర్-లీడర్స్‌తో బీఆర్ఎస్ కమిటీ > 3
- రాష్ట్రంలో వైద్యారోగ్య స్థితుగతులపైనా పరిశీలన



> 2

## బీసీ డిక్లరేషన్ అమలు చేసేదాకా పోరు

- బీసీల పోరాట ఫలితంగానే మహేశ్‌కుమార్‌కు పదవి.. వారిని కాంగ్రెస్ కేవలం ఓటర్లుగానే చూసింది
- బడుగులకు అన్యాయం చేస్తే ప్రతిఘటన తప్పదు.. మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి



గౌలిదొడ్డి కళాశాల ఎదుట శుక్రవారం తమ ఆందోళనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులతో విద్యార్థుల తల్లిదండ్రుల వాగ్వాదం

# గౌలిదొడ్డి గోస మళ్లీ మొదటికి

- ఈ సారి రోడ్డెక్కిన గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు
- సీనియర్ ఫ్యాకల్టీని కొనసాగించాలంటూ ఆందోళన
- ఇదే విషయమై ఆగస్టులో కళాశాల విద్యార్థుల నిరసన
- అప్పుడు దిగివచ్చి నిర్ణయం వెనక్కి తీసుకున్న సర్కార్
- ఫ్యాకల్టీని వేధించి పంపుతున్నారని తాజాగా విమర్శలు

> 6